ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- బస్తీవాసులు ఐకమత్యంతో ఉండాలి
- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్
- ఘనంగా హమాలీబస్తీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవాలు

హమాలీ బస్తీలో బొడ్రాయి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని, ప్రముఖులు, భక్తులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 27: పద్మారావునగర్‌లోని హమాలీబస్తీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఫేజ్-1, ఫేజ్-2 బస్తీలకు చెందిన వెయ్యి కుటుంబాలు బోనాలతో పూజలకు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు జి.పవన్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవత ప్రజలందరిని చల్లగా చూడాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. హమాలీబస్తీ ప్రజలకు తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే బొడ్రాయి ఏర్పాటు ఇప్పుడు నగరంలో కూడా జరుగుతుండడం అభినందనీయమన్నారు. బస్తీ ప్రజలు ఎప్పటికీ ఇలా ఐకమత్యంగా ఉండాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, ఎం.సురేశ్, బస్తీ అధ్యక్షుడు ఎన్.సుభాశ్, అంజయ్య, సత్యనారాయణ, కుశాల్, రవి, రాజు, కౌసల్య, దుర్గ, అరుణ, అంజయ్య, వెంకటేశ్, రవి, శివ భార్గవ, సందీప్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారి నృత్య ప్రదర్శన

నృత్య ప్రదర్శనలో ఆముక్త మాల్యద

అమీర్‌పేట్, అక్టోబర్ 27: శ్రీగీతిక కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువులు లక్ష్మి, అనంత కృష్ణ శిష్య బృందం చేసిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. శిష్య బృందంలో సనత్‌నగర్ బీకేగూడకు చెందిన చిన్నారి ఆముక్త మాల్యద చేసిన నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రశంసలు అందుకున్నది. విఘ్నరాజం భజే, గణేశా స్తుతి, గణేశా కౌతం, అన్నమాచార్య కీర్తనలు, జతిస్విరం తదితర అంశాలపై చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఆదయ్యనగర్‌లో ఉచిత వైద్యశిబిరం

మారేడ్‌పల్లి, అక్టోబర్ 27: మోండా డివిజన్ ఆదయ్యనగర్‌లోని 18 టెంపుల్స్ ఆవరణలో షెనాయ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలను నిర్వహిం చారు. సూమారు 200 మంది వైద్యసేవలు పొందినట్టు నిర్వాహకులు చెప్పారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో నాయకులు సర్వేశ్, నవీన్, విశాల్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఆలయ స్వాగత తోరణ పనులకు శంకుస్థాపన


తోరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీగణేశ్

బొల్లారం, అక్టోబర్ 27: రసూల్‌పురా నల్లపోచమ్మ ఆలయ స్వాగత ద్వార తోరణం పుననిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేశ్ హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. నిర్మాణ పనుల నిమిత్తం ఎమ్మెల్యే రూ.లక్ష సహాయం చేస్తానని అన్నారు. తక్షణమే రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యాంసన్‌రాజు, రఘు రామన్, మురళి, వినోద్, శ్యామ్, గోవర్ధన్, గోపాల్‌యాదవ్, రాజు, నరేందర్, సాయి, సుధ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

అన్నదానం చేసిన ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌కుమార్, సభ్యులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 27: నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌పై ఉంటున్న వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులకు భోజనం సమకూర్చామని పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. 263వ ఆదివారం నిర్వహించిన అన్నదానంలో సంస్థ సభ్యులు కోమల్, అఖిల్, హరీశ్, జతిన్, సాయి, రణధీర్‌గౌడ్ పాల్గొన్నారు.

బొల్లారం, అక్టోబర్ 27: న్యూ బోయిన్‌పల్లిలోని బాపూజీనగర్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో ఆదివారం పోతలింగరాజు ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని పూజలు చేశారు.

సాహిత్యంతోనే గొప్ప పాటలు

సమావేశంలో మాట్లాడుతున్న బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు

చిక్కడపల్లి, అక్టోబర్ 27: సమాజంలోని సాహిత్యాన్ని చదివినప్పుడే సినిమాల్లో గొప్ప పాటలు రాయగలమని ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్ అన్నారు. బహుజన సాహిత్య అకాడమీ 7వ రాష్ట్ర సదస్సును ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం డిసెంబర్ 15న న్యూఢిల్లీలో 1000 మందితో జాతీయ సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. బీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.గౌతమ్ అధ్యక్షతన జరిగిన సదస్సులో బీఎస్ఏ కర్ణాటక అధ్యక్షురాలు రచయిత ఎన్.పి.వెంకమ్మ, ఏపీ రాష్ట్ర కార్యదర్శి ఫణికుమార్, సంతోష్‌రెడ్డి, నాజర్‌పాష, విష్ణు, ఐలయ్య పాల్గొన్నారు.

ఉద్యోగం రాలేదని మనస్తాపంతో వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్: టీచర్ ఉద్యోగం రాలేదని మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగుచూసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేటకు చెందిన మొలుగూరి రవి(35), నర్మద దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. రవి డీఎస్సీ కోసం ప్రిపేర్ అయినప్పటికీ టీచర్ జాబ్ రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. శనివారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు అతడి కోసం ఆరా తీసినప్పటికీ ఆచూకీ దొరకలేదు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

ముఠా జయసింహను అరెస్టు చేస్తున్న పోలీసులు

చిక్కడపల్లి, అక్టోబర్ 27: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రజల ప్రక్షాళన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్‌ను రాజకీయంగా దెబ్బ తీయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. కేటీఆర్ నివాసం వద్ద జయసింహతో పాటు పలువు ముషీరాబాద్ నియోజకవర్గ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల కుటుంబ సభ్యులతో కలిసి చేసుకున్న పార్టీని రేవ్ పార్టీగా చిత్రికరిస్తున్నారని విమర్శించారు. సర్చ్ వారెంట్ లేకుండా ఏ విధంగా తనిఖీలు చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతుందని మండిపడ్డారు.

శాస్త్రీయతతో కూడిన వైద్యంతో సత్ఫలితాలు

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

అమీర్‌పేట్, అక్టోబర్ 28: సంతాన లేమి సమస్యలకు శాస్త్రీయతతో కూడిన వైద్యం అందించడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని ఒయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి.రావు అన్నారు. ఇదే విధానంతో ఓయాసిస్ ఒకటిన్నర దశాబ్ద కాలంగా సంతానోత్పత్తి సమస్యలకు పరిష్కారాలను చూపుతోందన్నారు. బేగంపేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దేశంలో వివిధ కారణాలతో ప్రతి నలుగురిలో ఒకరు సంతానోత్పత్తి సమస్యలు ఎదుర్కొంటుండడం ఆందోళన కలిగించే అంశమని, అయితే సంతానోత్పత్తి శాస్త్రంలో నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో లక్ష కంటే ఎక్కువ మంది దంపతులకు వారి ఆరోగ్యాలకు అనుగుణంగా అత్యుత్తమ చికిత్స అందించామన్నారు. నవంబర్‌లో జరిగే కార్యక్రమంలో ఐవీఎఫ్ ద్వారా జన్మించిన ప్రతిభావంతులైన 10 మంది పిల్లలను ఎంపిక చేసి ఒక్కొకరికి రూ.50వేల స్కాలర్‌షిప్ అందిస్తామని డాక్టర్ దుర్గా జి.రావు తెలిపారు. సమావేశంలో సంస్థ ఎండీ కిరణ్ గాదెల, సీఈవో పుష్కర రాజ్ షెనాయ్ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖి ప్రజ్ఞాశాలి డాక్టర్ మండల స్వామి

స్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు

చిక్కడపల్లి, అక్టోబర్ 27: బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ మండల స్వామి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో కవి, రచయిత మండల స్వామి సంతాప సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరం, తెలుగు రాజ్యం గోపరాజు రవి, తంగెలపల్లి కనకాచారి, తెలంగాణ కవులు సంఘం నాయకులు సుతారపు వెంకటనారాయణ, మిద్దె సురేశ్, నకిరేకంటి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, ఆంజనేయులు హాజరైన మండల స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఫిన్ బధిరుల ఆశ్రమంలో అన్నదానం

సైదాబాద్, అక్టోబర్ 27: మలక్‌పేట్ బీ బ్లాక్‌లోని ఫిన్ బధిరుల ఆశ్రమంలో విద్యార్థులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. అన్నదాత సుఖీభవలో భాగంగా బంజారా మహిళా సొసైటీ సుజాత, హరిప్రియ, డాక్టర్ ఆనంద్ సంయుక్తంగా చిన్నారులకు అన్నదానం చేశారు. అన్నదాత సుఖీభవ ద్వారా డాక్టర్ ఆనంద్, డాక్టర్ పూర్ణిమ, సు జాత, హరిప్రియ మిత్ర బృందం గత ఆరేళ్లుగా అన్నదానం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. బధిర ఆశ్రమ నిర్వాహకులు వారిని అభినందించారు.

అందుబాటు ధరల్లో ఎల్‌పీజీ ఇంధనం

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కంటోన్మెంట్, అక్టోబర్ 27: ప్రజలందరికీ అందుబాటు ధరల్లో, భద్రతతో కూడిన ఇంధనం (ఎల్‌పీజీ గ్యాస్)అందుబాటులో ఉంచాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ డైమండ్ పాయింట్ చౌరస్తా గాయత్రిగార్డెన్‌లో నిర్వహించిన ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ సమ్మిట్ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10కోట్లకు పైగా పేద మహిళలకు ఉజ్వల పథకంలో భాగంగా ఉచితంగా సిలిండర్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. మహిళకు పొగ నుంచి విముక్తి కల్పించినప్పుడే కుటుంబం, సమాజం ముందుడగు వేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం

చిక్కడపల్లి, అక్టోబర్ 27: కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్‌బండ్ దోబీ ఘాట్‌లో రూ.26 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ రచన శ్రీతో కలిసి ప్రారంభించారు. చేతివృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ కోసం రజక సంఘం నాయకులు తనను కోరడంతో ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. రజక అభివృద్ధి సంఘం చైర్మన్ నర్సింహ, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, బీజేపీ నాయకులు పరిమళ్, మహేందర్, మాజీ కార్పొరేటర్ రవీందర్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

ముషీరాబాద్, అక్టోబర్ 27: విద్యార్థులు సమాజిక సేవతో పాటు దేశభక్తి పెంపొందించుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సూచించారు. ఆదివారం ముషీరాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేందుకు దేశభక్తి బృంద గానం పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ పాల్గొని ప్రసంగించారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుంచే పిల్లల్లో బీజం వేయాలని సూచించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యువత జాతీయ భావజాలం, దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు భారత్ వికాస్ పరిషత్ చేస్తు కృషి అభినందనీయమన్నారు. సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సతీశ్‌గౌడ్, కార్యదర్శి నాగరాజు, రివిజనల్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తంశాస్త్రి, నరేంద్రకృష్ణ, నాగేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజలింగం, అంబిక, సత్యనారాయణ పాల్గొన్నారు.

వయోధికుల మండలి నూతన కార్యవర్గం

ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి నూతన కార్యవర్గ సభ్యులు

అమీర్‌పేట్, అక్టోబర్ 27: ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి 2024-26 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎంపికైంది. ఆదివారం ఎస్ఆర్‌నగర్‌లోని మండలి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా భరత్ ప్రసాద్ దూబే, ఉపాధ్యక్షుడిగా డి.అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణదేవ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా ఎస్.శంకర్, ప్రచార కార్యదర్శిగా జి.ప్రసాద్, కోశాధికారిగా జి.యాదగిరి నియమితులయ్యారు. అధ్యక్షుడు బీపీ దూబేను తాజా మాజీ అధ్యక్షుడు మాణిక్‌రావు పాటిల్ అభినందిస్తూ సత్కరించారు. ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి నూతన కార్యవర్గ పదవీ కాలంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ మరింత ఉత్సాహంగా సాగాలని, ఇందుకు తమ వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని బీపీ దూబే, డి.అనంతరెడ్డి, కృష్ణదేవ్‌గౌడ్ పేర్కొన్నారు.

మాదిగలకు అన్యాయం చేసిన సీఎం


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 27: అసెంబ్లీలో సీఎం రేవంత్ ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చడంలో విఫలమయ్యారని, ఇందుకు నిరసనగా ఈనెల 30న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ అన్నారు. ఆదివారం చాచానెహ్రూనగర్‌లో సనత్‌నగర్ నియోజకవర్గ ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్, సనత్‌నగర్ కోఆర్డినేటర్ కుమార్‌బాబు, నాయకులు మాచర్ల ప్రభాకర్, శివ, ఆదిత్య, సుచీంద్ర, రమేశ్, శంకరయ్య, నవీన్, సంతోశ్, విజయ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం

కొండాపూర్, అక్టోబర్ 27 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించింది. శనివారం రాత్రి వెలువడిన ఎన్నికల ఫలితాల్లో యూనియన్‌లో కీలకమైన పదవులను ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూతో కూడిన ఎస్ఎఫ్ఐ కూటమి ఐదు పదవులను గెలుచుకోగా, ఎన్ఎస్‌యూఐ కూటమి ఒక్క పదవిని దక్కించుకున్నది. శనివారం ఉదయం 10 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవ్వగా.. అర్ధరాత్రి వరకు కొనసాగింది. అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థి ఉమేశ్‌కుమార్ అంబేద్కర్, స్వతంత్ర అభ్యర్థి ఆకాశ్ మధ్య తీవ్ర ఉత్కంఠగా సాగింది. చివరకు 18 ఓట్ల మెజార్టీతో ఎస్ఎఫ్ఐ కూటమి అభ్యర్థి ఉమేశ్‌కుమార్ అంబేద్కర్ గెలుపొందాడు. ఉపాధ్యక్షుడిగా ఆకాశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా నిహాద్ సులేమాన్, సంయుక్త కార్యదర్శిగా త్రివేణి, కల్చరల్ సెక్రటరీగా కేవీ కృష్ణమూర్తి విజయం సాధించారు. ఎన్ఎస్‌యూఐ కూటమి అభ్యర్థి మాంగ్సి స్పోర్ట్స్ సెక్రటరీగా గెలుపొందారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. శ్రీ సిద్ధకృష్ణ కూచిపూడి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులు సుజాత మూర్తి శిష్య బృందం గాయత్రీ, లలిత, సుభద్ర, తాన్యా, శాన్వి, లక్ష్మి, ఆద్య కళాకారులు గణేష పంచరత్న, అంబాష్టకం, వచ్చేను అలమేలుమంగా, భో శంభో, స్వాగతం కృష్ణ, శంకర్ శ్రీగిరి, ఒకపరి కొకపరి, ధనశ్రీ థిల్లాన, మంగళం సహా పలు అంశాలను ప్రదర్శించారు. బెంగళూరు నుంచి విచ్చేసిన భరత నాట్య కళాకారిణి భూమికగౌడ ఆనంద నర్తన గణపతిమ్, శృంగారలహరి కీర్తన, అష్టపది, థిల్లాన అంశాలను ప్రదర్శించి ఆహుతులను రంజింప చేశారు. కళాకారులను శ్రోతలు అభినందించారు. – కొండాపూర్, అక్టోబర్ 27